

శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 06

సంచిక : 09

## నేపథ్యం:

## స్వామి నాటిన కల్పవృక్షాలు

పౌర్ణమి

March 7, 2023


| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ భరద్వాజ మాస్టారు - అమ్మగారి అనుబంధం లో శ్రీ మాస్టార్ని అనుగమించి అమ్మగారు ఎలా నడిచారో తెలుపుతూ మనము మన బెటర్ హాఫ్ విషయంలో ఎలా ప్రార్ధన చేయాలో ఈ స్కెచ్ లో చెబుతున్నారు. శ్రీ సుబ్బరామయ్య సార్ ధర్మపత్ని (అమ్మగారు) జీవితమే ఒక ఉదాహరణ. |


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అన్నపూర్ణే సదాపూర్ణే శంకర ప్రాణ వల్లభే| జ్ఞానవైరాగ్య స్థిత్యర్థం భిక్షన్ దేహీచ పార్వతీ ||

మాతాచ పార్వతీ దేవీ పితా దేవో మహేశ్వరః| భాంధవాన్ శివభక్తాశ్చ స్వదేశో భువనత్రయం||

# విషయ సూచిక



| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 3 |
| 2 | అమ్మగారి (పెసల శేషమ్మ గారు) జీవన శైలి | 8 |
| 3 | భక్తుల అనుభవాలు | 18 |
| 4 | సార్ సత్సంగం ( డైరి విషయాలు) | 28 |
| 5 | సార్ సత్సంగం (స్పీచ్ తో టెక్స్ట్) | 30 |
| 6 | మహాత్ముల వాక్యాలు | 32 |


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి



**శ్రమతో సేవ - సేవతో కైవల్యం * పతి సేవే - పరమాత్మ సేవ**

**శ్రీమతి శేషమ్మ సహిత సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్**

# సంపాదకీయం


"ఉన్నదానితో అసంతృప్తి, లేని దేనికోసమో తపన - ఇదే మానవ జీవిత సారం" ఆచార్య శ్రీ భరద్వాజ మాస్టారు గారు శ్రీ సాయి లీలామృతం సత్సంగ మహిమ అధ్యాయం ముందుమాట లో చెపుతారు. ఈ విషయం సద్గురు సుబ్బరామయ్య సార్, ఆయన ధర్మపత్ని శ్రీమతి పెసల శేషమ్మ గారి దగ్గర చూడవచ్చు. సార్ ప్రత్యేకంగా ఏనాడూ శేషమ్మ గారికి చెప్పింది లేదు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted] నుండి శేషమ్మ గారిని అమ్మగారు అని ప్రస్తావిస్తాము. అమ్మగారి దగ్గర సహజాతి సహజత్వం ఉట్టిపడుతుంది.


1. ఏ విషయమైనా అమ్మగారి దగ్గర సార్ భక్తులు ప్రస్తావిస్తే అమ్మగారు మనకు వెంకయ్య స్వామి ఉన్నాడు ఆయనకు చెప్పుకుని చేసుకోండి అని చెపుతారు. అలా చేసిన వెంటనే భక్తుల మనోభీష్టాలు నెరవేరుతాయి.
2. అమ్మగారిని కొందరు భక్తులు మహాత్మురాలు అన్నా, దండం పెడుతున్నా, సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ లో మీరు ఎలా చెబితే అలా చేస్తాము అమ్మగారు అన్నా అమ్మగారు మాత్రం సర్వ సాధారణంగానే ఉంటారు. తనకు దండం పెట్టిన భక్తులనే తనకున్న ఆలోచనలు - భయములు పంచుకొంటున్న విధంగా మాట్లాడుతారు. నాకెందుకు దండం అని అత్యంత సహజంగా అంటారు. మరల దండం పెట్టరేమో అనే ఆలోచనే ఉండదు.
3. సార్ - అమ్మగారు వల్ల ఎంతో మేలు పొంది, వారి వద్ద పిల్లలుగా పెరిగిన వారికి కూడా ఏ పని అయిన చెప్పవలసి వస్తే "మీకు శ్రమ ఏమో - మీకు పని పెట్టాను " అన్న రీతి వ్యవహరిస్తారే కానీ ఇదివరలో వీరు మనవల్ల ఎంతో మేలు పొందారు, వీళ్ళకు ఎన్నో చేసాము ఈ మాత్రం చేయకపోతే ఎలా ? చేయాలి అన్న రీతి వ్యవహరించారు. మనం చేసిన ఆ చిన్న పనికే అమ్మగారికి సాయం చేసిన రీతి ప్రతిస్పందిస్తారు. బాగా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]
కొద్దిమందికి తప్ప అమ్మగారు పని చెప్పరు.

4. అమ్మగారు ప్రతి శనివారం స్వామి సమాధి మందిరం దర్శనం కి రాత్రి సుమారు 10 గంటలకు శేషయ్య ను తీసుకు వెళ్ళేవారు. మందిర ముఖ ద్వారం నుండి మాత్రమే దర్శనం చేసుకునే వారు తప్ప ఏనాడూ ప్రత్యేక దర్శనాలు కోరలేదు.

చాలామంది భక్తుల తల్లులు అమ్మగారి గొప్పతనం ఏముంది, ఆమె కూడా ఒక భార్య లాగా ఆమె భర్తకు సేవ చేస్తోంది. ఏమైనా వాళ్ళింటికి ఎక్కువ మందికి వండి భోజనాలు పెట్టిందా? అని ప్రశ్నిస్తుంటారు. ఇంటికి వచ్చిన వాళ్ళతో సరిగ్గా మాట్లాడరు మరి ఆమె గొప్పతనం ఏమిటి అని అడుగుతారు. దీనికి కొన్ని ప్రస్తావనలు

**ఒకటి** : "….. మిలారేపా గారు యోగి గారు సులువెరిగి సాధన చేయమంటారు. **పని ఎంత టర్న్ అప్ చేసాము అనేది criteria కాదు. మనలోని రాగద్వేషాది మలాలు ఎంతవరకు నిర్మూలించుకున్నాము** అన్నది ముఖ్య టార్గెట్ గా ఉంచుకొని నిష్కామ కర్మ చేస్తుండాలి" అని శ్రీ భరద్వాజ మాస్టర్ చెప్పినది గుర్తుంచుకోవాలి. అమ్మగారి జీవన శైలి తెలిస్తే కానీ అమ్మగారి గొప్పతనం తెలుస్తుంది. భందువులలో తనకు గుర్తింపు రావాలని ఎప్పుడు ప్రాకులాడక సార్ సేవ, స్వామి సన్నిధి ధ్యేయం గా జీవించారు.

[redacted] తప్ప ఇంక ఏవీ మాట్లాడే వారు కాదు. ఆ విషయంలో అమ్మగారు ఎన్నడూ ఎవరి గురించి రాగద్వేషాదులతో మాట్లాడినట్లు లేదు. అమ్మగారు అంటే నచ్చని వారి అత్తగారిలో కూడా చివరకు మార్పు రావటమే దీనికి నిదర్శనం.

**మూడవది**: సార్ కి పక్షవాతం వచ్చినప్పటి నుండి వారి ఇల్లు దాటి వెళ్ళలేదు. ఏనాడూ అమ్మగారికి సార్ ని వదిలి వెళ్లాలనిపించేదే కాదు. అప్పుడప్పుడు వాళ్ళ అమ్మాయి వచ్చి మార్పు కోసమని అమ్మగారిని ఒప్పించి నెల్లూరులోని వాళ్ళింటికి తీసుకు వెళ్లినా సాయంత్రానికి వచ్చేసేవారు.

**నాలుగవది**: మహాపతివ్రత అయిన లోపాముద్రను కీర్తిస్తూ ఆమె మహిమకు కారణమైన పతివ్రతా ధర్మాలను దేవగురుడైన బృహస్పతి యిలా చెప్పాడు:

"స్త్రీలు ఎల్లప్పుడూ తమ పతిని శ్రీహరిగా భావించి సేవ చేయాలి. విసుగన్నది లేకుండా అతిధులను ఆదరించాలి. భర్త అనుమతి లేకుండా ఏ దానమూ చేయకూడదు. సాధ్యమైనంతవరకు పొరుగిళ్ళకు పోకుండా, తప్పనిసరియైనపుడు తలవంచుకొని వెళ్ళాలి. దుశ్శీలురైన స్త్రీలతో స్నేహం చేయకూడదు. ఉత్సవాలకని, యాత్రలకనీ ఒంటరిగా వెళ్ళకూడదు. భర్త యింట్లో లేనపుడు స్త్రీ అలంకరించుకోగూడదు. గ్రామాంతరం వెళ్ళిన భర్త తిరిగిరాగానే సంతోషంతో యెదురేగి భక్తితో కాళ్ళుకడిగి, తుడిచి, విసనకర్రతో వీచి సేద తీర్చాలి. తర్వాత ఆయనకు అలసట తీరేవరకు కాళ్ళు


[redacted] నమస్కరించాలి. అటు తర్వాత అతని చిత్తమునసరించి ఆరోగ్యానికి హితకరమైన భోజనం పెట్టి, అతని ఉచ్ఛిష్టాన్నే ప్రసాదంగా భుజించాలి. అటు తర్వాతనే తాను అలంకరించుకొని ఆయనను సంతోషపెట్టాలి. భర్తను నిద్రపుచ్చిన తర్వాతనే ఆమె నిద్ర పోవాలి. మరలా అతనికంటే ముందు నిద్ర మేల్కొని యింటి పనులు చేసుకొని, అతడు మేల్కొనగానే అవసరమైన సేవలు చేయాలి. భర్తకు వలసిన పూజా ద్రవ్యాలు తానే స్వయంగా సమకూర్చాలి. ఇంటిని శుభ్రంగా వుంచుకోవాలి. భర్త సంతోషంగా వున్నప్పుడు తాను విచారంగానూ, భర్త విచారంతో వున్నపుడు తాను సంతోషంగానూ వుండగూడదు. భర్త కోపించినపుడు క్షమించమని ప్రార్థించాలి. భర్తతో తగవులాడకూడదు. అతడు కోపంతో అన్న మాటలను మనసులో వుంచుకోకూడదు. భర్త ఆజ్ఞననుసరించే భార్య నడచుకోవాలి. భర్త ఆజ్ఞ లేనిదే వ్రతాలు, ఉపవాసాలు చేయకూడదు. భర్త యొక్క ఆయుష్యాభివృద్ధికిగాను పసుపు, కుంకుమ, మంగళసూత్రము మొ||లైనవి భక్తితో ధరించాలి. భర్తకు యిష్టమైన ఆభరణాలు, వస్త్రాలు మాత్రమే ధరించాలి. అత్త మామలను, బావమరదులను, ఆడుబిడ్డలను విడచి వేరుగా వుండాలని కోరుకోకూడదు. భర్తకు లభించిన దానితోనే సంతృప్తి చెందాలి. ఇరుగు పొరుగు శ్రీమంతులను చూచి, భర్త అసమర్థుడని నిందించగూడదు. యాత్రికులు యాత్రకు పోతుంటే తాను గూడ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

పతివ్రత భావించాలి. భర్త లోభియైనా, రోగియైనా, వికలాంగుడైనా అతనినే పరమేశ్వరుడుగా భావించి అతనినే పూజించాలి. అట్టి పతివ్రతను చూచి త్రిమూర్తులు గూడ సంతోషిస్తారు...... "

ఈ లక్షణాలు అన్నీ అమ్మగారిలో ప్రతిబింబిస్తాయి. చూడటానికి ఏమీ తెలియనట్లు కనపడినా అమ్మగారి ప్రవర్తన, మాటలలో దివ్యత్వం ప్రకటమవుతుంది.

## అమ్మగారి జీవన శైలి :

శ్రీ సార్ వాళ్ళ మేనమామ సార్ నాన్నగారికి వారి కుటుంబానికి చేసిన సహాయం దృష్టిలో ఉంచుకొని కృతజ్ఞతగా వారి మేనమామ కుమార్తెను (ఇక ముందర 'అమ్మగారు' అని సంబోధిస్తాము) వివాహం చేసుకొనుటకు సార్ నిశ్చయించుకున్నారు. ఈ నిశ్చయం ఎట్టి లౌకిక ప్రయోజనాలను ఆశించి కాక దైవ లక్షణాలను ప్రతిబింబిస్తూ జరిగింది. కానీ సార్ తల్లిగారు, అన్న దీనికి వ్యతిరేకించి వారి దృష్టిలో టీచర్ గా పనిచేస్తున్న సార్ కు చదువుకున్న అమ్మాయి వస్తే ఇటు ఇంట్లో ఉండటం, అటు జాబు చేస్తుందని భావించారు. ఆ విషయమై వినకుంటే సార్ కు ఆస్తి పంపకంలో కూడా అవకాశముండదని అన్నారు. కానీ శ్రీ సార్ తన మనస్సాక్షికి కృతజ్ఞత వంటి ఉన్నత భావాలకు విలువనిస్తూ అమ్మగారిని వివాహమాడారు. సార్ వివాహం 1967 సంవత్సరంలో జరిగింది.

[redacted] పెరిగారు. సార్ తో వివాహమ్యాక అమ్మగారికి ఎన్నో కష్టతరమైన బాధ్యతలు నిర్వహించాల్సి వచ్చింది. అప్పటికి సార్ ఉద్యోగరీత్యా కలిచేడులో ఉండేవారు. దాదాపు 7 సంవత్సరాలు సార్, అమ్మగారు నివాసం చేసారు. అప్పుడు శ్రీ సార్ వల్ల తల్లిగారు సార్ తోనే ఉండేవారు. వారికీ అమ్మగారు ఎన్నో సేవలు ఎంతో ఓపికగా చేసేవారు. సార్ తల్లిగారికి అమ్మగారు చదువుకోని పిల్ల అని, పైగా తన ఇష్టానికి వ్యతిరేకంగా వివాహం చేసుకున్నాడని చులకన భావన ఉండేది. ఆవిడ చీటికీ మాటికీ అమ్మగారిని సాధించేవారు

అమ్మగారు ఎంతో ఓరిమి, శ్రద్ధతో వడ్లు దంచి బియ్యం చేసి అన్నం వండటం, బర్రెల పోషణ మొ|| చూడటం ఇంట్లో అందరి బట్టలు ఉతకటం సార్ అమ్మగారికి కావలసినవన్నీ చేస్తుండటం, ఇలా చేస్తూ అమ్మగారికి టిఫిన్ తినటం 11 గంటలకి, అన్నం 3 గంటలకి తినటం జరిగేది. సార్ కూడా వాళ్ళ అమ్మగారిని సముదాయించడానికి అప్పుడప్పుడు అమ్మగారి తప్పు లేకున్నా అమ్మగారిని తిడుతున్నట్లు మాట్లాడాల్సి వచ్చేది. సార్ కూడా దానికి బాధపడేవారు. అమ్మగారిని మీరు అత్తగారికి కానీ సార్ కు కానీ చెప్పచ్చు కదా! అంటే "వినకుండా తగువు పెట్టుకుంటే అయన బాధపడతారు" అన్నారు. ఎంతో కృత్రిమ జీవనంలోని మనకు ఇలాంటి ఉత్తమమైన సహజ సంస్కారం ఎలా వంటబడుతుంది. అయితే అమ్మగారు

[redacted] తల్లిగారికి నచ్చ చెప్పలేక, అమ్మగారి కష్టం చూడలేక బాధ పడుతుంటే అమ్మగారే **'ఎందుకు ఇలా బాధపడేది? అత్తయ్యగారి ముందు నన్ను ఒకటి రెండు మాటలను అంటే, ఆవిడ సంతృప్తిగా ఏమనకుండా ఉంటారు. నీవు నిజంగా తిట్టట్లేదు కదా!'** అని సముదాయించేవారు. ఇది ఎంతటి ఉదాత్త గుణమో, అట్టి దంపతులు ఎంత అరుదుగా తారసిల్లుతారో మనం గుర్తించవచ్చు.

అమ్మగారు తరువాత కాలంలో వాళ్ళ అత్తగారికి కాలు విరిగి, మంచంలో ఉన్నప్పుడు చేసిన అనన్య సేవకు మాత్రం చివరకు ఆవిడ మనస్సు మారక తప్పలేదు. ఇదేరీతిన అమ్మగారు సార్ వాళ్ళ అమ్మమ్మ గారికి, వాళ్ళ అమ్మగారికి, నాన్నగారికి, సార్ కు, మరో నలుగురు పెద్ద వారికి కూడా వారి వృద్ధాప్యం లో కూడా సేవ చేసుకున్నారు.

కలిచేడు సాయిమందిర విగ్రహ ప్రతిష్ట ముందర పెద్ద సాయిబాబా ఫోటోను తీసుకువచ్చి సార్ వాళ్ళింట్లో పెట్టారు. సార్ అమ్మగారిని ఆరతులు ఇవ్వమన్నారు. అమ్మగారికి ఆరతులు చేస్తుంటే నిద్ర తూగు వస్తోందని నిలవ పచ్చళ్ళు (ఊరగాయలు) తినకూడదని మ్రొక్కుకున్నారు. భగవంతునికి సేవకై ఎంతటి కఠోర నియమమైనా సిద్ధమే! ఆ తర్వాత ఎన్నడూ అమ్మగారు ఊరగాయలు తినలేదు.


సార్ భరద్వాజ మాస్టారి వద్దకు వారం వారం వెళ్ళేవారు. అమ్మగారు భరద్వాజ మాస్టారి దగ్గరకు వెళ్లి వస్తే చాలా ప్రశాంతంగా ఉండటం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted] తీసుకెళ్లినప్పుడు భరద్వాజ మాస్టారు అమ్మగారితో “సార్ ఎలా ఉన్నారు” అని అడిగి సార్ గూర్చి ‘’మాట వింటారా?” అని అడిగారు. సార్ ‘’నాకు ఇచ్చటికి రావటానికి డబ్బు లేకుంటే నా భార్య అప్పుడప్పుడు ఖర్చులకు ఇచ్చిన డబ్బులు ఉంచి ఇస్తుంది” అన్నారు. అమ్మగారు ‘’శేషయ్యకు చదువు రావట్లేదని అయన అప్పుడప్పుడు దండిస్తారు” అని చెప్పారు. భరద్వాజ మాస్టర్ సార్ తో ‘’ప్రపంచంలో అందరూ చదువుకున్నవారే ఉండరు. అందువలన్ పిల్లవాడిని కొట్టకు” అని సమాధానపరిచారు. మాస్టారు శేషయ్యకు శాలువా కప్పారు. అప్పటినుండి కొన్ని నెలల పాటు శేషయ్య ఉదయం 2 గంటలకు స్వామి మందిరం వెళ్లి సేవ చేయటం అనే మార్పు రావటం జరిగింది. శ్రీ స్వామివారిని సార్ అడగకనే స్వామి ఆశీస్సులు శేషయ్యకు ప్రసాదించిన శేషయ్యలో మంచి మార్పు వచ్చింది.

సార్ తమ కష్టార్జితంతో కలిచేడులో మొదట పూరిల్లు, తరువాత రేకులిల్లు తరువాత మంచి మిద్దె ఇల్లు వారి జీతం అంతా వెచ్చించి నిర్మించుకుని ఉంటున్నారు. సార్ కు ఆయాసం ఇబ్బంది, శ్రీ వెంకయ్యస్వామి సన్నిధిలో తగ్గటం వల్ల గొలగమూడి లోనే సార్ నిద్ర చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో అమ్మగారు సార్ ను అనుసరించిన విధం అనూహ్యం. శ్రీ స్వామివారి సందేశం అనుసరించి సార్ నిద్రకు గొలగమూడి వచ్చేసారు. అమ్మగారు ఒక సంవత్సరం వేచి చూసి

[redacted]
వచ్చేసారు. అప్పుడు గొలగమూడిలో సార్ స్వామి సమాధి దగ్గర చిన్న స్థలములో స్వామి ఆజ్ఞ మేరకు పూరి గుడిసె వేసారు. ఇల్లు, వసతి ఏమీ చూసుకోకుండా సార్ ఆరోగ్యం ప్రధానమనుకుని అమ్మగారు రావటం ఎంతటి త్యాగమో, ఎంతటి ఆదర్శ గృహస్థ జీవితమో గుర్తించగలము. సార్ స్వామి ఆదేశం పాటించి గొలగమూడిలో ఉండటంలో మరో ఆలోచన వస్తుందేమో అని కలిచేడులోని మంచి ఇల్లును ఎంత రేటుకైన అమ్మేయమని అమ్మగారే చెప్పారు. తర్వాత తాము కట్టుకున్న ఖర్చుకి 1/5 వంతుకి అమ్మేసారు. అమ్మగారిని ఈ విషయమై అడిగితే **"ఇల్లు ఎందుకు? అయన బాగుండాలి కదా!"** అన్నారు. అత్యాశ్చర్యమేమంటే కృత్రిమ జీవనం గడుపుతున్న మనకు ఇది సహజము, సమంజసము అనిపించదు. అనిపించినా ఇలాంటివి పాటించ సాహసించము!

గొలగమూడిలో వంటకు కమ్మలు కుట్టించుకుని పొయ్యి వెలిగించుకుని వంట వండటం, టాయిలెట్ సౌకర్యం కూడా లేకుండా జీవించవలసి రావటం, మంచి సొంత ఇల్లు వదలి ఇల్లు లేకుండా ఒక పూరింట్లో ఉండటం, వర్షాకాలంలో ఎక్కువగా నీటి పాములు, విషపు పాములు స్వేచ్ఛగా తరచూ ఇంట్లోకి వస్తున్నా ఏమాత్రం భయపడకుండా ఉండటం మొ|| ఎన్నో అత్యంత కష్టమనిపించేవన్నీ ఆ మహాసాధ్వికి భర్త

[redacted] తరువాత ఏనాడూ ఆ విషయమై సార్ ను ఒక్క మాట మాట్లాడలేదు.

ఒకసారి సుమారు 10 సంవత్సరాల వయస్సులో శేషయ్య తప్పిపోయినప్పుడు అమ్మగారు స్వామి వద్ద నిరాహారిగా రెండు రోజులు “శేషయ్య కనపడకుంటే నీవు లేనట్లే, మేము రోజూ నివేదించే నైవేద్యాలు అన్నీ ఏమి అవుతున్నాయి - మీరు స్వీకరిస్తున్నారా” అని వేడుకున్నారు. ఇంట్లో స్వామి పటం వద్ద ప్రార్తిస్తూనే నిద్ర పోయారు. కలలో అగ్నిగుండం జాజ్వల్యమాన వెలుగు కనపడితే అమ్మగారు ఇంక శేషయ్య దక్కడని బాధపడ్డారు. సార్ వచ్చాక కల విని “ఇంకేం భయం, కంగారు పడక్కరలేదు. శేషయ్య వచ్చేస్తాడు, **స్వామి అగ్ని - ధుని రూపంలో నీవు సమర్పించే నివేదనలు అన్నీ స్వీకరిస్తున్నారు** అని” అన్నారు. అట్లే మధ్యాహ్నానికి వచ్చేసాడు. నెల్లూరు వెళ్లి తప్పిపోయిన శేషయ్యను దైవికంగా ఎలా స్వామి చేర్చింది, వివరణ గురుస్తుతి లో చూడవచ్చు. సార్ ను శేషయ్య కోసం ఎందుకు వెతకలేదు అని అడిగేతే “నెల్లూరు పట్నంలో ఎక్కడని వెతుకుతాము? వెతుక్కునే దానికైతే ఇంకా గొలగమూడిలో ఉండటమెందుకు? స్వామే తీసుకొస్తారు” అని చెప్పారు. అమ్మగారు స్వామిని కోరి ప్రార్థించిన, మ్రొక్కిన అతి కొద్ది సందర్భాలలో ఇది ఒకటి.

తర్వాత కాలం నుండి అమ్మగారు స్వామిపై ఆధారపడిన వైనం కూడా అంతే అపూర్వం. ఈ సన్నివేశంలోనే కాక మరెన్నో క్లిష్ట పరిస్తితుల్లో

[redacted] ఇంట్లో కట్టెలు లేకపోవటం మొ|| క్లిష్ట పరిస్థితులలో భాద, గొలగమూడిలో ఎన్నో నిర్మాణాలకు శ్రమ-స్వధనం వెచ్చించినా సార్ కు అడ్డు చెప్పక పోవటం. అమ్మగారిని **'మీరు సార్ మాటకు బదులు చెప్పలనిపించాలేదా?** అంటే **"ఆయన మాట వినకుంటే ఎట్లా?"** అన్న సమాధానం ఇచ్చారు. సార్ దైవస్వరూపులని విశ్వాసం లేకనే ఇలా జీవించటం ఆదర్శ గృహస్థ జీవనం కాక మరేమి?

బహుశా అమ్మగారు స్వామిని కోరి ప్రార్థించిన మరొక్క సంఘటన. శ్రీ సార్ కు కాలు విరిగినప్పుడు పుత్తూరు డాక్టర్ (తనకై తానే) వచ్చి కట్టు కట్టారు. సార్ కు రాత్రులు ఎంతో జిల, దురద దుర్భరంగా ఉండేది. దానితో కట్టు విప్పేయమనే వారు. భరించటం చాలా కష్టంగా ఉండేది. అప్పుడు అమ్మగారు స్వామికి విన్నవించి సార్ కు జిల తగ్గి ఇబ్బంది లేకుంటే రోజూ ఒక్క పూట మాత్రమే భోజనం చేసి ఉంటానని మ్రొక్కుకున్నారు. వెంటనే జిల తగ్గి నిద్రపట్టడం, మరలా ఇబ్బంది పెట్టకుండటం జరిగింది. అప్పటి నుండి తమ చివరి శ్వాస వరకు అమ్మగారు ఒక్కపూట భోజనం నియమం పాటించారు. శ్రీ స్వామిని ప్రార్థించిన అరుదైన సందర్భాలలో స్వామి వెంటనే స్పందిచటం అమ్మగారికి, స్వామికి ఉన్న అనుబంధం తెలుపుతుంది.

అమ్మగారు సార్ సాంగత్యం కోసం ప్రాకులాడే ఎందరో పిల్లలను సాయి, నగేష్, ప్రసాద్ మొ|| ఎందరినో తమ పిల్లలగానే చూడటం, తరచూ

[redacted]
అడగటం-చూడటం వారి విశాలహృదయాన్ని, మాతృ ప్రేమను తెలుపుతుంది.

సార్ కు అనారోగ్యమై మంచం మీద 6 సంవత్సరాలు ఉన్నప్పుడు అమ్మగారు సార్ పై చూపిన ప్రేమ, చేసిన సేవ వర్ణనాతీతం. సార్ కూడా ఎవ్వరు చెప్పిన చేయటానికి ఇష్టపడని సమయాలలో కూడా అమ్మగారు చెప్పగా చేయటం వారి అనుబంధాన్ని తెలుపుతుంది. అమ్మగారు తరచూ వారి నిద్ర, ఆహారం, ఇతర అవసరాలను కూడా ఆలోచించక సార్ కు చేసిన సేవ, వారి ఆధ్యాత్మిక పరిణితినే కాక సహజసిద్ధ సంస్కారాన్ని తెలుపుతుంది. అమ్మగారు సార్ కు అన్నం ప్రిపేర్ చేయటం, పెట్టడం, బెడ్ రిడెన్ అయిన సార్ కు అన్ని అమ్మగారు చేయటం చేస్తూ టిఫిన్ 12 గం|| లకు, ఒంటిపూట అన్నం రాత్రి 11 గం || లకు, మరల టిఫిన్ రాత్రి 1 గం కు తిని 3 గం || లకు పడుకుని మరల 5 గం|| లకు సార్ అవసరార్ధం నిద్ర లేచేవారు. **ఇలా కొన్ని నెలలు కేవలం 2 గం|| మాత్రమే నిద్రతో సేవ చేయడం అమ్మగారికి శ్రీ స్వామి, సార్ ప్రసాదించిన అలౌకిక శక్తి అనే చెప్పాలి.** సార్ సమాధి అయ్యేవరకు అమ్మగారికి గల కాలు నొప్పి కూడా తెలియకపోవటం గుర్తించకపోవటం వారికి గల పతి సేవా నిరతిని తెలుపుతుంది. సార్ సమాధి చెందుతూ చివర అమ్మగారి చేయి పట్టుకుని ఏడవద్దని సూచించి సమాధి చెందారు.

[redacted] సార్ ఎన్నో విధాల సంస్కరించి అనుగ్రహించారనిపిస్తుంది. **ఎంతో కష్టం మీద గానీ సాధించలేని అభయం, విశ్వాసం, అపరిగ్రహం అమ్మగారికి ఉండటం ఎందరికో అనుభవం.** ఒకసారి ఒక భక్తురాలితో సార్ "మా వాళ్ళు ఎక్కువ ఖర్చు పెట్టదు, కాబట్టి 10 రూపాయలు నా దగ్గర ఉన్నాయి" అన్నారు.

సార్ సమాధి అనంతరం అమ్మగారికి వచ్చిన ఎన్నో కలలతో సార్ అనుక్షణం అమ్మగారితోనూ, మనందరితోనూ ఉన్నారని, వారు మనం చేసేవి చూస్తూ, మనను నడిపిస్తూ ఉంటారని తెలుపుతున్నాయి. సార్ సమాధి అయిన రెండవరోజు అమ్మగారి స్వప్నంలో ఒకరు కనపడి సార్ సాయి మాస్టర్ నిలయం వద్ద ఉన్నారని రమ్మంటున్నారని చెప్పారు. అమ్మగారు అయన ఇంకెక్కడ చాటుకు వెళ్లిపోయరంటే లేదు రమ్మంటున్నారని తీసుకువెళ్ళారు. అచ్చట సార్ అందరికీ పనులు చెప్పి చేయిస్తున్నారు. అమ్మగారికి కూడా పని చెప్పితే అమ్మగారు చేసారు. తరువాత అమ్మగారు సార్ ని ఇంటికి రమ్మంటే సార్ ''నాకు ఇచ్చటే బాగుంది, ఇక్కడే ఉంటానన్నారు". భయం వేయదా అని అమ్మగారు అడిగితే అంటే నాకు భయమేమీ లేదన్నారు. సార్ సమాధిలో ఇప్పటికీ, ఎప్పటికీ ఉంటారని అమ్మగారికీ, మనందరికీ తెలపటం కాదా!


సమాధి అయిన కొద్దిరోజులకు ఒకసారి అమ్మగారు రాత్రి 10:30 నుండి 11:00 గంటలకు అన్నం పెట్టి, బాబాకు దీపారాధన చేసి శేషయ్యకు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted] కుర్చీలో పడుకుంటే సార్ కలలో కనపడి **“ఎందుకు ఏడ్చేది? నీవేడుస్తుంటే నేనేం చేసేది? నేను యాడికి పోయాను, వచ్చేసాను”** అని మంచంలో పడుకున్నారు. అమ్మగారిని పిలిచి “**కాలునొప్పి ఎలా ఉందని అడిగి ఒకసారి నొక్కి చూసి, దేవుడికి పెట్టావు కదా! ఇడ్లీ తినేసి పడుకోమని** “ చెప్పారు. మెలకువ వచ్చేసరికి ఇడ్లీ తినలేదని అచ్చటే ఉందని గుర్తొచ్చింది. ఇలా మనం చేసే ప్రతి పనీ చూస్తూ భగవంతునికి చేసేదానిని ప్రోత్సహిస్తూ అమ్మగారి చింతను ఇదివరలాగే తొలగిస్తూ ఉన్నారు.

మరోసారి అమ్మగారి కమ్మలు పోయాయి. పడుకున్నప్పుడు పడిపోయి ఉంటాయనుకున్నారు. వెతికినా దొరకలేదు. చివరకు సార్ కు విన్నవించుకుంటే మరురోజు ఉదయం వంటిట్లో కనపడ్డాయి. ఇప్పటికి సార్ సాంగత్యం, మధుర స్మృతులను తలచుకుంటూ అమ్మగారు కండ్లు చెమరుస్తుండటం అమ్మగారికి, సార్ కు గల ప్రేమానుబంధాలను తెలుపగా వారి ఆదర్శ జీవితాలు మనకు చక్కటి మార్గదర్శకాలు.

కొసమెరుపు ఏమిటంటే అమ్మగారు తమ వైవాహిక జీవితంలో ఎన్నడూ చీర కొనిపెట్టమని కానీ బంగారం కొనిపెట్టమని కానీ అడగలేదు. సార్ ప్రతి సంక్రాంతికి కొనిపెట్టే బట్టలు మాత్రమే(ఎక్కువగా భావించేవారు)!

అమ్మగారి కోపం మరియు ప్రేమ ఎలా  ఉండేదంటే - శనివారం శనివారం సార్ దగ్గరకి వచ్చే భక్తులు ఇంట్లోకి రాగానే సార్ కి సరిగ్గా నిద్ర

[redacted] వెళ్లి ఒక నిమిషం తరువాత మరలా ఇంట్లోకి వెళితే అమ్మగారు ఈ సారి వాళ్ళతో ఎలా ఉన్నారు, ఏం వంట చేశారు? ఏ ఏ కూరగాయలు వండుకుంటే బాగుంటుందని చెప్పేవారు. ఈ సందర్భంలో అమ్మగారు అటు సార్ ఆరోగ్యం దృష్ట్యా ఆ భక్తులని అరిచేవారు, మరలా వెంటనే అమ్మలాగా లాలించేవారు.

**అమ్మగారు ఫిబ్రవరి 11 న ఉదయం 5.45 ని || భగవత్ ఐక్యం అయ్యారు. శ్రీ సార్ సమాధి ప్రక్కనే అమ్మ గారి సమాధిని మనం సేవించుకొని స్వామి కృపకు పాత్రులము కాగాలము.**

## భక్తుల అనుభవాలు

అమ్మగారిలో నేను (శ్రీ రామకృష్ణ బట్టు) దర్శించిన దయ, ప్రేమ, సర్వజ్ఞత్వం :

1) సార్ సమాధి చెందిన తర్వాత అమ్మగారు ఒకసారి TV చూస్తున్నారు. నేను మహాత్ములు కూడా ఇలా TV చూస్తారా అని మనసులో అనుకుంటూ అమ్మగారు ఉన్న గదిలోకి వెళ్ళాను. వెంటనే అమ్మగారు నన్ను చూసి "ఆయన (సార్) లేరు కదా అని మనసులో ఒకటే ఆలోచనలు తిరుగుతున్నాయి. అందుకే కొద్ది సేపు TV చూస్తేనన్నా ఆ ఆలోచనలు మర్చిపోవచ్చు అని TV చూస్తున్నాను" అన్నారు. నా మనసులో ఉన్న సందేహానికి నేను అడగకుండానే ఆ రకంగా సమాధానం ఇచ్చారు.

[redacted] ఉన్నా, ఒకోసారి బద్ధకం వల్ల తినేద్దాం అని ఆలోచన వచ్చేది. అలాంటప్పుడు అమ్మగారు నన్ను పిలిచి "నువ్వు బయట తినవు కదా, మరి ఈ పూట ఏమి వంట చేస్తున్నావు" అని అడిగేవారు.  దాంతో ఇక తప్పక వంట చేసుకుని తినేవాణ్ణి.  ఆ రకంగా నియమ భంగం కాకుండా కాపాడేవారు.

3) కానీ ఒకసారి 2022 మార్చి 8వ తేదీన అమ్మగారు పిలిచి స్వామి వారి ఆశ్రమం లో అన్నం తినవచ్చు అని, అది కూడా స్వామి ప్రసాదమే అని, కావాలంటే ఎంతో కొంత దక్షిణ హుండీ లో వేస్తే సరిపోతుంది అని, అలాగే టిఫిన్ కూడా బయట తెచ్చుకుని తినమని చెప్పారు.  నిజానికి ఆ రోజు నా స్నేహితుడు 'త్యాగరాజ రెడ్డి' మొదటిసారి గొలగమూడికి స్వామి దర్శనార్థమై వస్తున్నాడు.  అతణ్ణి ఒక్కణ్ణే అన్నదాన సత్రం లోకి పంపి నేను ఒక్కడినే వంట చేసుకోవటం ఎలాగా అని ఆలోచిస్తున్నాను.  కానీ ఈ విషయాలు ఏవీ అమ్మగారికి నేను చెప్పకుండానే, నా సమస్యకి పరిష్కారం చూపారంటే అమ్మగారి సర్వజ్ఞత్వం ఋజువు అవుతోంది.

4) 2022 లో ఇరుగు పొరుగు సమస్యలు, ఇంటిలో సమస్యలు వల్ల మానసికంగా నరకం అనుభవిస్తూ ఏమి చేయాలో, ఎవరికి చెప్పుకోవాలో తెలియక మా పూజ గదిలో ఉన్న స్వామికి, సార్ కి చెప్పుకునే వాణ్ణి.  కానీ పరిస్థితులలో పెద్దగా మార్పు లేదు.  చివరికి 2022 ఫిబ్రవరి 24వ తేదీన

[redacted] అమ్మగారు "మనం ఏమి చేయగలం, ఏమి చేసినా స్వామి మాత్రమే చేయగలడు. నీవు స్వామి వారి ఫోటో ఒకటి కుర్చీలో పెట్టి, ఆ కుర్చీ చుట్టూ 108 ప్రదక్షిణాలు చెయ్యి. నీకు వీలు కుదిరినప్పుడు గొలగమూడి వచ్చి స్వామి దగ్గర ప్రదక్షిణాలు చెయ్యి" అని చెప్పారు. దాంతో నాకు ఎంతో ఉత్సాహం వచ్చి, రోజుకి ఒక్కసారి మాత్రమే కాకుండా రెండు సార్లు 108 కన్నా ఎక్కువ ప్రదక్షిణలు దీక్షగా చేయసాగాను. అమ్మగారి మాటను స్వామి కూడా కాదనలేడు కాబోలు. 40 రోజులు కూడా పూర్తి అవ్వక ముందే మేము కోరుకున్న చోట మంచి ఇల్లు దొరికి, తర్వాత అక్కడికి మారి ఎంతో సుఖ సంతోషాలతో గడుపుతున్నాము.

5) పైన అమ్మగారు చెప్పినట్లుగా ఒకరోజు గొలగమూడి వచ్చి అమ్మగారితో ఇలా “ఇంటిలో ప్రదక్షిణాలు చేస్తున్నానని, ఈ రోజు గుడిలో స్వామివారి దగ్గర 108 ప్రదక్షిణలు చేసివస్తాను” అని చెప్పాను. అప్పుడు అమ్మగారు ఒక్కసారిగా తిరగలేక పోతే, రెండు సార్లుగా తిరుగ వచ్చు అని చెప్పారు. అప్పుడు నేను ఒక్క పూటలో చేయలేకపోవటం ఏమిటి అనుకుంటూ వెళ్లి ప్రదక్షిణాలు మొదలు పెట్టాను. కానీ ఎంత ప్రయత్నించినా 74 మాత్రమే చేయగలిగాను. దాంతో ఆ రాత్రికి సాయిమాష్టర్ నిలయంలో నిద్రించి మరుసటి ఉదయం మిగతా ప్రదక్షిణాలు పూర్తి చేసి వచ్చి ఉదయం 10:30 గం|| ప్రాంతంలో అమ్మగారికి చెప్పి

[redacted] వెళితే నీరసం వస్తుంది. కాబట్టి అన్నం వండుకుని కనీసం పెరుగు అన్నం తిని వెళ్ళు. ఇక నీవు చెన్నై చేరే సరికి సాయంత్రం 6 గం || దాటినా పర్వాలేదు" అన్నారు. సరే అని అన్నం వండుకుని తిని బయలు దేరాను. కానీ ఏ రకంగా చూసినా సాయంత్రం 6గం|| దాకా ఎందుకు పడుతుందో అర్థం కాలేదు. తీరా బస్సు ఎక్కిన తర్వాత, గూడూరు సమీపంలో బస్సు పంక్చర్ అవటం, నేను ఇల్లు చేరేసరికి సాయంత్రం 7 గం|| కొట్టటం జరిగింది. అమ్మగారి మాట ఎలా వ్యర్థం అవుతుంది

6) 2022 ఆగష్టు 24వ తేదీ స్వామి వారి ఆరాధన అయిపోయిన తర్వాత, మరుసటి రోజు మధ్యాహ్నం భోజనం కూడా ముగించి సుమారు 2గం|| ల ప్రాంతంలో బయలుదేరుతాను అని అమ్మగారి అనుమతి కోసం వెళ్లాను. అప్పుడు అమ్మగారు "తిన్న వెంటనే వెళ్లడం ఎందుకు. కొంచెం సేపు పడుకుని విశ్రాంతిగా సాయంత్రం బయలు దేరి వెళ్ళవచ్చు" అన్నారు. సరే అని అలాగే పడుకున్నాను. సరిగ్గా 4 గం|| ల ప్రాంతంలో మా బావగారు ఫోన్ చేసి "తన బ్యాంకు అకౌంట్ login, password ఉన్నా పనిచేయట్లేదు అని, వాళ్ళ అబ్బాయి కాలేజీ ఫీజు online లో కట్టడానికి last date అని, login problem చూడమని" అడిగారు. వెంటనే నగేష్ laptop లో వాళ్ళ అకౌంట్ unlock, reset చేసి వాళ్ళకి help చేయగలిగాను. అదే అమ్మగారి మాట వినకుండా బయలుదేరి ఉంటే ఆ

[redacted] పోయేవాడిని. గురువాక్యం తర్కించకుండా గుడ్డిగా అనుసరిస్తే కలిగే మేలు అంతా ఇంతా కాదు.

అమ్మగారితో అనుభవాల గురించి వెంకటేశ్వరరావు ఇలా చెపుతున్నారు: నాకు 1999 నుంచి సార్ తోటి, అమ్మగారితోటి పరిచయము ఏర్పడింది.

నాకు ఎక్కువగా పెద్దలని ఎలా చూసుకోవాలి అనేదాని గురించి అమ్మగారు వారి బంధువులను సుమారు 7, 8 మందిని ఎలా చూచి వాళ్లను కడతేర్చింది ఎక్కువగా చెప్పేవారు. దాని ప్రభావం వలన నేడు మా తల్లి గారిని చూసుకోగలుగుతున్నాను.


నాకు ఆహార నియమం ఉన్నది . అందువలన ఎప్పుడు గొలగమూడి కి వచ్చినా అమ్మగారు పక్కనున్న రూమ్ తాళం ఇచ్చి వంట చేసుకోమని చెప్పేవారు. ఇలా చెప్పేటప్పుడు ఏం చేసుకుంటున్నావు అని అడిగేవారు. ఎక్కువ శ్రమ ఉండదని ఇంటి దగ్గర నుండి వేరుశనగ పొడి తెచ్చుకునే వాడిని. కాబట్టి అన్నం చేసుకుంటే సరిపోతుంది. ఈ విషయంలో అమ్మగారు నన్ను వేరుశనగ పొడి ఎక్కువగా తినవద్దని చెప్పినారు, కానీ దానికి కారణం అప్పుడు తెలియలేదు. ఇంతకు కొంతకాలం నుండి నాకు చిన్న, చిన్న మచ్చలు వస్తు పోతూ ఉండేవి. తర్వాత కాలంలో దానివలన చర్మం ఊడిపోతూ, జిలగా ఉంటుంది. ఈ విషయం ఎప్పుడు సార్ తో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted] వేరుశనగపప్పు వలన చర్మ వ్యాధులు ఎక్కువ అవుతాయని చదవటం వలన, అమ్మగారు చెప్పినది గుర్తుకు వచ్చి తినటం మానివేశాను. అప్పటినుండి క్రమంగా మచ్చలు తగ్గటం మొదలైంది. నేను దాని గురించి ఎటువంటి మందులు వాడలేదు. ఇప్పుడు దురద పూర్తిగా తగ్గిపోయింది. తర్వాత కందిపప్పు కూడా వాడటం తగ్గించమని చెప్పినారు కానీ దానిని పూర్తిగా వాడటం మానలేదు, దాన్ని కూడా ఆచరించే శక్తి అమ్మ గారే ప్రసాదించాలి అని ప్రార్థిస్తున్నాను.

ఎప్పుడైనా గొలగమూడికి బయలుదేరే ముందు అమ్మగారు నాకు ఏదైనా పని చెప్పాలి అని నమస్కరించుకొని బయలుదేరినప్పుడు మాత్రమే అమ్మగారు నాకు చిన్న చిన్న పనులు చెప్పేవారు అలా కోరకుండా వెళ్ళినప్పుడు మాత్రం ఏ పని చెప్పేవారు కాదు.

2000 సంవత్సరంలో కరోనా మొదటి సారి వచ్చినప్పుడు ఒకసారి మా పాప తేజశ్రీకి జ్వరం వచ్చింది. అప్పుడు డాక్టర్ గారికి చూపిస్తే మొదటి రోజుకి తగ్గిపోయింది. కానీ తర్వాత రోజు మరలా తీసుకెళ్లి చూపించాము అప్పుడు డాక్టర్ మందులు అవసరం లేదు ఇంటికి వెళ్ళమని చెప్పినారు. పాపకి బాగుందని ఫ్రూట్స్ షాపింగ్ చేసి ఇంటికి వచ్చాము. బండి మీద తిరగటం వలన జ్వరం తిరగబెట్టింది. పక్క రోజు రాత్రి అరికాళ్ళ మంటగా ఉంటే నువ్వుల నూనె పూసాము. అప్పుడు ఒళ్లంతా మంటలు వచ్చినాయి.

[redacted] పటము కుర్చీలో పెట్టి రాత్రంతా పాప తోటి మేము ప్రదక్షిణలు చేసాము. అలా ప్రదక్షిణలు చేసి, చేసి పాప అలసిపోయి ఉదయం 5 గంటలకు నిద్ర పోయింది. తెల్లవారిన తర్వాత అనుకోకుండా నగేష్ ఫోన్ నుంచి అమ్మగారు మాట్లాడారు. అమ్మగారితో ఈ విషయం చెప్పినప్పుడు అమ్మగారు అంతా విని పాపని బండిమీద తీసుకొని వెళ్లేటప్పుడు సరిగా దుప్పటి కప్పకుండా తీసుకువెళ్ల వద్దని చెప్పి, సగ్గుబియ్యం జావా తాగించమని, పాదాలకు కొబ్బరి నూనె పూయమని చెప్పినారు. కానీ ముందు రోజు దుప్పటి కప్పకుండా చలిలో ఐదు కిలోమీటర్ల ప్రయాణించాము, నువ్వుల నూనె పుయ్యటము, ఎప్పుడు వాడే సగ్గుబియ్యం జావా మరిచిపోవటం మేము చేసిన పొరపాట్లు. అమ్మగారు వాటిని గొలగమూడి నుండే చెప్పారు. మేము అదే విధంగా సగ్గుబియ్యం తయారు చేసి పాపతో తాగించాము, కాళ్లకు కొబ్బరి నూనె పూసాము. తర్వాత నుంచి పాపకు నొప్పులు, మంటలు పూర్తిగా తగ్గిపోయినాయి. జ్వరం కూడా పూర్తిగా తగ్గిపోయింది. ఈ లీలలో అమ్మగారు సర్వజ్ఞత్వం, సర్వవ్యాపకం ప్రకటమైనాయి. మాలో తగిన ప్రేరణ పెట్టి, అమ్మగారు సార్ చూపిన మార్గంలో నడిపించమని ప్రార్థిస్తున్నాను.

అమ్మగారికి శ్రీ వెంకయ్య స్వామి మీద ఉన్న విశ్వాసం అనన్య సామాన్యం. ప్రసాద్ ఇలా చెపుతున్నాడు.

[redacted] పోగొట్టమని అమ్మగారికి చెప్తే అమ్మగారు “వెంకయ్య స్వామికి చెప్పుకొని ఇష్టమైన ఆహారం వదిలేయమని” చెప్పారు. వెంటనే ప్రసాద్ ఏమి వదలాలి అని అనుకుంటుంటే అమ్మగారు “ఒక విషయంలో సుమతి వంకాయలు తినటం మానుకుంది” అనగానే ప్రసాద్ తనకి ఇష్టమైన కూర వంకాయ అని గుర్తుకు వచ్చి దాన్ని వదిలేశాడు. దాని తర్వాత మంచి మార్పులు కలిగాయి.

డిసెంబర్ 22 లో విజయవాడలో రెండు బాత్ రూమ్స్ మధ్య స్లాబు వేసి దాన్ని ఉపయోగించుకుందామని ఆలోచనతో పని మొదలుపెట్టాం. కానీ ఎప్పుడైతే పని స్టార్ట్ అయిందో ప్రసాద్ కు కొంచెం ధైర్యం తగ్గి అమ్మగారికి ఫోన్ చేసి చెప్పాడు. అమ్మగారు “వెంకయ్య స్వామి చెప్పుకొని కొబ్బరికాయ సమర్పించామని“ చెప్పారు. ప్రసాద్ విజయవాడలో వెంకయ్యస్వామి గుడికి వెళ్లి స్వామి ధునిలో కొబ్బరికాయ సమర్పించాడు. అప్పటి నుండి ధైర్యం వచ్చి పని అంతా సజావుగా జరిగింది.


జనవరి 2021 విజయవాడలో స్థలం కానీ ఇల్లు కానీ కొనమని ప్రసాద్ భార్య నాగలక్ష్మి చెబుతూ ఉంటే ప్రసాద్ కి ఏం చేయాలో తోచక అమ్మగారికి ఫోన్ చేస్తే “ఎందుకు డబ్బులు ఖర్చు పెట్టడం” అని మాత్రమే చెప్పారు. దాని తర్వాత ప్రసాద్ కి మనస్త్సైర్యం రావటమే కాకుండా ప్రసాద్ భార్యకి ఆ ఆలోచనే లేకుండా పోయింది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

విజయవాడ ఇంటి పైన సెకండ్ ఫ్లోర్లో రెండు గదులు కట్టి గృహప్రవేశం చేస్తున్నారు.  పాలు పొంగించడానికి గ్యాస్ స్టవ్ ఆన్ చేస్తే గ్యాస్ స్టవ్ లీక్ అవడం వల్ల భగ్గున మంట వచ్చింది. వెంబడే ప్రసాదు వెళ్లి సిలిండర్ కనెక్షన్ తీసేశాడు. అంత పెద్ద ఇబ్బంది జరగాల్సింది అమ్మగారి కృప వల్లనే రక్షించబడ్డారు అని ప్రసాద్ నమ్మకం.


ప్రసాద్ కొడుకు భరద్వాజ్ ఉపనయనం గొలగమూడి లో సార్ సన్నిధిలో చేసుకోవాలని చెప్పి ప్రసాద్ కోరిక. ఇంట్లో వారందరూ కూడా మొదట వ్యతిరేకత చూపినా చివరకు గొలగమూడిలో చేసుకోవటానికి ఒప్పుకున్నారు.  వెంకయ్య స్వామి సమాధి మందిరం వెనకాల ఉన్న కల్యాణ మండపంలో చేసుకుందామని అనుకున్నారు. అమ్మగారుతో మాట్లాడుతున్నప్పుడు  "ఎందుకు అంత డబ్బులు పెట్టి అక్కడ చేసుకోవటం, ఇక్కడ సార్ దగ్గర చేసుకుంటే సరిపోదా? వచ్చిన వాళ్లంతా ఇక్కడే ఉంటారు. ఏమి ఇబ్బంది?" అని అడిగారు. వెంబడే నాగలక్ష్మి ఒప్పుకుంది. ప్రసాద్ కు చాలా ఆనందం వేసింది. అక్కడకి వచ్చిన గురు బంధువులు ప్రతి ఒక్కరు వాళ్ళ కుటుంబంలోని ఫంక్షన్ చేసినట్లు మొత్తం పనులన్నీ చేశారు. ఇదంతా అమ్మగారి, సార్ కృప వలననే జరిగింది అని ప్రసాద్, ప్రసాద్ భార్య నాగలక్ష్మి యొక్క నమ్మకం!


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted] సాయి ఇలా చెపుతున్నాడు.


సాయికి కొద్ది నెలలపాటు అనారోగ్యము గా ఉండి ఆ సమయములో ప్రతి వారము శని-ఆది వారాలు వచ్చినప్పుడు, కొద్ది నెలలు గొలగమూడి లో ఉన్నప్పుడు కూడా సందు లేకుండా సార్ వద్దనే కూర్చునే వాడు. సార్ బయటకు వచ్చినప్పుడే కాక సార్ ఇంట్లో ఉన్నప్పుడు కూడా సార్ కుర్చీ ప్రక్కనే కూర్చొని ఉండే వాడిని. మామూలు గా ఇంకొకరైతే చివరకు పడటము, పంపిచ్చేయడము చేసే వారు. కానీ సార్ కు రెస్ట్ కావాలని చెప్పడము కూడా చేయక బాగులేకుండా ఉన్నాను - నాసంగతి చూడమని, వెళ్ళేటప్పుడు సంతోషంగా పంపించకుంటే మరలా వస్తాడు, కోప్పడ వద్దనీ కూడా చెప్పేవారు. మా అమ్మగారు కూడా సాయికి బాగులేకుంటే ఎలా ? వీడు గొలగమూడి (సార్) దాటి రాడు, అనుకుంటున్నప్పుడు "నీకు బాగు లేకుంటే - మేము చేసుకుంటాము" అని భరోసా ఇవ్వటం సార్ ధర్మ పత్ని గా అమ్మగారికే చెల్లింది. సార్ చేత్తో ఇస్తే నా అరుగుదల మెరుగు అవుతుందని అమ్మగారు సార్ చేత్తో అరటిపండు కానీ అప్పుడప్పుడు ఏమైనా ఇప్పించే వారు. సార ఒక సార్ చెక్కర బియ్యం రవ్వ ఇచ్చి రోజు రాత్రి వండుకు తినమన్నారు. అమ్మగారు బియ్యం కూడా ఇమ్మని చెప్పారు. సార్ ఇప్పుడే కాదులే అన్నారు. మరో సారి నేను ఆవకాయ తిన్నాను అని శ్రీ సార్ అరచారు. అమ్మగారు కలుగ చేసుకొనే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]
అన్నారు. ఇలా ఉండేవి ఆ ఆదిదంపతుల సంవాదము, వాత్సల్యము.

🙏🙏🙏

## సార్ సత్సంగం (ప్రసాద్ డైరీ)

20-3-2004


- ప్రాణ చలనం సాయినాధుడు పంచభూతాత్మ స్వరూపుడు సాయినాధుడు.
- ప్రళయం వచ్చిన పగలు నిద్రపోకూడదు. మనసుని ఖాళీగా ఉంచకూడదు.
- ఆడవాళ్ళ స్థనాల వంకకి కళ్ళు ఆటోమేటిక్గా వెళుతున్నాయి. ఒక్కొక్కసారి కామ వాంఛతో చూడడం జరుగుతుంది. ఆ విషయం చెపితే సార్ ఇచ్చిన గైడెన్స్:
  - ఈ బలహీనత నుండి బయట పడాలంటే గురుకృప ముఖ్యం
  - ఏది నిజం ఆరో చాప్టర్లో చెప్పినట్లు చైతన్యం గూర్చి అది అబ్జర్వ్ చేస్తోందని గుర్తు తెచ్చుకుంటూ ఈ చెడ్డ సంస్కారం నుండి బయటకు రావడానికి ప్రయత్నించాలి
  - అనుభవం అనెడి కౌపీనమును అని బిగించాలి.
- రాత్రి తేలికగా అరిగేది తింటే ఉదయం అంత నిద్ర/తూగుడు ఉండదు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

- సర్వత్రా సాయినాధుడు ఉన్నాడు. మాస్టారు ఉన్నారు. ఇది ఎంత బాగా గుర్తు ఉంటే అంత బాగా సాధన చేయగలుగుతాము. జరుగుతుంది.
- మాస్టారు చెప్పినట్లు అన్నీ ఆచరించలేము, కానీ ఆయన చెప్పిన ఒకదానినైనా ఆచరణలో పెడితే ఆయన ప్రీతి పాత్రులు అవుతారు. ఆయన కృప కలుగుతుంది.
- నేను (ప్రసాద్) బెంగళూరులో ఎక్కువ ఎవరితోనూ కలవకుండా రూమ్ లోనే పూజ హారతి చేస్తుండేవాణ్ణి. సార్ కి ఈ విషయం చెప్పలేదు.
- సార్ : ఒక రూమ్ లో కూర్చుని చేసేదే సాధన కాదు. అందరిలో సాయినాధుడు ఉన్నాడు అని గుర్తు ఉండాలి. అలా సాధన చేయాలి.
- ప్రాణ చలనం సాయినాధుడు. పంచభూతాత్మ స్వరూపుడు సాయినాధుడు.
- టీ, కాఫీ త్రాగ వద్దని చెప్పారు.

## సార్ సత్సంగం

జై గురుదేవ దత్త

Work is Worship (15:00 ని||ల నుండి)

ఆయనకి లడ్డు కాకుండా ఉండాలి, అది మిరప్పాడిగా ఉండాలి. అంటే నా కళ్ళతో చూశా! లడ్డులో మిరప్పాడి కలపటం, జిలేబి చుట్టంలో మిరప్పాడి

[redacted]
రాశా ఇంత పొడుగు రాయకుండా! ఏది ఉంటే అది మిఠాయి. ఏ మిఠాయి అయినా పెట్టు, దాంట్లో మిరప్పొడి కలిపేస్తాడు. లేదా ఇంత పచ్చడి ఉంటే అంత పచ్చడి కలిపేస్తాడు, తినేస్తాడు. అది (ఆ లడ్డు) వేరే ఒక గిన్నెలో కూడా ఇచ్చేది లే! ఎడమ చేతిలో పెట్టుకుంటాడు. దాన్ని ఆ ముద్దలో పచ్చడో, గిచ్చడో ఏదో వేయమంటాడు ఆమైన తినేస్తాడు. ఒక లడ్డు ముద్ద పెట్టితే చాలు రవ్వంత మరలా గుండంలో కూడా వేస్తాడు. కొడతాడు క్షుద్బాధకి. అలా మెయింటైన్ చేసినాడు, కనుక రాత్రంతా మేలుకున్నాడు. ఆయనకి ఏమీ కాలేదు కదా! మనకు అనవసరమైన ఫియర్! మనము తగ్గిపోతామే, మనకి బలము లేకుండా పోతుందే, మనోళ్లేంటి పక్కన చేరి కళ్ళ నీళ్లు పెట్టుకుంటారు తగ్గిపోయావు నాయన! అని. తగ్గిపోయావు? ఏమీ తగ్గిపోతే. ఈమంతా బాగుంటుంది, ఇంత ఇంత లావు ఉండి నామైనా నడవలేక! ఏందని వారు వాళ్లు వరగపెట్టేది? వాళ్లు వరగపెట్టేది ఏమిటి? మనము వరగ పెట్టనిది ఏమిటి? నన్ను కూడా ఇంట్లో తిడుతూనే ఉంటారు. నువ్వు పోయి మాట్లాడు, మరలా ఆయాసం తెచ్చుకో, ఇప్పుడు ఆమె ఈడ ఏడనో ఉండి వింటూనే ఉంటారు. పోయినాడే ఇంతసేపు రాలేదే, ఇంటికి పోగానే మరలా కోటింగ్ ఉంటుంది. ఉంటే ఉంటుంది కోటింగ్! మరలా కోటింగ్ ఉంటే మరలా మాత్ర మింగేది. అట్లా ఏది తిన్నా కానీ తలకాయ మాత్రం చెడిపోతుంది. అప్పుడే తినేటప్పుడు రుచిగా

[redacted]

అబ్బ లైఫ్ అంటే ఇదిరా ఇలా ఎంజాయ్ చేయాలిరా అనుకుంటాం గానీ ఆయన దృష్టిలో ఎంజాయ్మెంట్ లేదు. లంచ్ కొడకా పో! “ఇంద్రియానామ్ హి చరతాం” వీడ్ని తీసేయ్! చిన్నతప్పైనా తప్పే తొలగించు! మన లిస్టు లోకి రాకూడదు వీడు! నాకు ఇచ్చిన బోధ మాత్రం సార్! చిన్నతప్పైనా తప్పే! దీని దుంప తెగ నేను మర్చిపోతూనే ఉన్నా ఇంట్లో నన్నా వ్రాయించి పెట్టాలయ్యా, **చిన్న తప్పు అయినా తప్పే** అంత రాయబడల ఆ ఒక్క రవ్వ రాస్తే చాలు, అనుక్షణం గుర్తుండాల నాకు! మనకు ఇచ్చిన పనిని సక్రమంగా నిర్వర్తిస్తే ఆయన సంతోషిస్తాడు. ప్రదక్షిణాలు చేస్తేనే కాదు పూజ చేస్తేనే కాదు ప్రదక్షిణాలు పూజ ఎంత సేపు చేస్తావు. ఇప్పుడు వారానికి ఇక్కడికి వస్తేనే కదయ్యా ప్రదక్షిణాలు చేసుకోవటము! రోజు కడ్డీలు వెలిగించి దండం పెడతాము. లేదంటే ఒక హారతి చదువుకుంటాము, వెళ్తుంటాము. **అసలు ఇచ్చిన పని ఆయన అది మనకు ఆఫీసులో ఇచ్చింది పని ఆ పనిని shrewd గా చేయాలా ఆయనకు సేవ చేసే భాగ్యం ఇచ్చినాడు మనకు.దాన్ని shrewd గా చేయాలా! ఆ టైంలో ఆ షెడ్యూల్ ఆఫ్ టైం లోనే చేస్తాము కదా!** మిగిలిన టైం అంతా మనకు ఉంటుంది కదా! మనము ఆ టైమ్ ని ఆయనకు ఉపయోగించాలా! **(సశేషం)**

## మహాత్ముల వాక్యాలు

శ్రీ సాయిరాం

**అమ్మగారి గురించి శ్రీ సార్ :**

[redacted]

ఉంటుంది.

2. “మీ ఇంట్లో నీవు తప్పు పుట్టావు” అని శ్రీ సార్ అమ్మగారికి కాంప్లిమెంట్ ఇచ్చేవారు. అమ్మగారు బంగారం, నగలు, చీరలు మొదలుకొని ఏవి అడగక పోవడం, సేవాభావము దీనికి కారణాలు.

౩. వివిధ సందర్భాలలో శ్రీ సార్ చెప్పిన వాని ఆధారంగా అమ్మగారిని వివాహం చేసుకోవడానికి కారణాలు i) వారి మామగారు వారి తల్లికి చేసిన సాయానికి కృతజ్ఞత ii) చెప్పిన మాట వినే మనస్తత్వం (అమ్మగారు చెప్పకుండా గ్రహించి శ్రీ సార్ కు అనుగుణంగా నడుచుకునేవారు).

4. శ్రీ సార్ కు ఏమి తింటే పడవు, అవి అమ్మగారే గుర్తించి సార్ కు పెట్టకుండా ఉండడం. సార్ కు వేరే వాళ్ళు పెట్టినా, పొరపాటున ఎప్పుడైనా శ్రీ సార్ తినబోయినా వెంటనే హెచ్చరించడం, సార్ నోటిలో వేసినా ఊసి వేయడం రియల్ ఎగ్జాంపుల్.


5. సార్ వాళ్ళ అమ్మగారు చిన్నప్పటినుండి ఎంతో కష్టపడి సాకారని వారిని నొప్పించకుండా ఉండడానికి, తప్పు లేకుండా అమ్మగారిని అరిస్తే ఏమనుకోవద్దు అని సార్ అడగడం, అమ్మగారే మీకు నా మీద కోపం లేదు కదా, ఆమెను తృప్తి పరచడకే కదా మీరు అలా అరిచారు. అని పరవాలేదు, ఆమె గమ్ముగా తృప్తిగా ఉంటుందని అట్లే చేయమనడం.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]
ముసలివారిని, వారి వార్ధక్యంలో చాకావు, నీకు బాగుంటుందిలే, అన్నట్లే అమ్మగారికి బెడ్రీడెన్ అవ్వకముందు వరకు తిరుగుతూ మాట్లాడుతూ పూర్తి స్పృహ స్వస్థతతో ఉండడం. చివరి 4 నెలలు బెడ్రీడెన్ అయ్యాక అమ్మగారికి మెమరీ లేకుడునట్లు భాధ తెలియకుండా ఉండేటట్లు చేయడం.

**-------- సద్గురు దేవా శరణం శరణం ---------**

🙏